బుధవారం, తెలంగాణ
13 ఆగస్టు 2025
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం


# కిశోర బాలికలకు సంఘాల ఏర్పాటు

**బాలికలు ఎదుర్కొనే సమస్యలపై అవగాహన సదస్సు**

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై.శేఖర్ రెడ్డి**




**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 12 ( నినాదం):** కిషోర్ బాలికలకు సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వైశాఖ రెడ్డి తెలిపారు. స్థానిక శ్రీ శక్తి భవన్లో మండల స్థాయి అధికారులకు అవగాహన సదస్సులో పాల్గొనే ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమం క్రింద కోటి మంది మహిళలను కోటీశ్వర్లను చేస్తే కార్యక్రమం లో భాగంగా సంఘాలల్లో లేని మహిళలను కొత్త సంఘాలుగా ఏర్పాటు చేయడం ఇప్పటికే ఉన్న సంఘాలల్లో సభ్యులను చేర్పించడం కార్యక్రమం కొనసాగుతున్నప్పటికి ఈ నెలలో ఒక ప్రత్యేక కార్యక్రమం తీసుకోవడం జరిగింది. ఈ ప్రత్యేక కార్యక్రమం లో మొదటిది వృద్ధ మహిళలను వృద్ధ సంఘాలుగా ఏర్పాటు చేయడం అంటే 60 ఇయర్స్ పై బడిన వృద్ధ మహిళలను 10 నుండి 15 వరకు ఒక సంఘముగా ఏర్పాటు చేయడం వీరికి బ్యాంకు ఖాతా open చేయడం వీరికి పొదుపులు సమావేశం అలవాటు చేయడం, చేస్తూ వీరికి సంబందించిన ఆరోగ్యం మానసిక సమస్యలు ఆర్థిక అవసరాలు సామజిక అవసరాలు మరియు బ్యాంకు రుణాలు సి ఐ ఎఫ్ రుణాలు మ్యాచింగ్ గ్రాంట్లు లాంటి ప్రభుత్వం సహాయాలు కల్పించే అవకాశం ఉంటుందని ఈ సంఘాలు మాములు షగ్ లాగే నిర్వహించడం జరుతుందని అలాగేకొత్త వికలాంగుల సంఘాలు కూడా ఏర్పాటు చేయాలనీ ఒక్క వికలాంగులు కూడా సంఘాలలో కాకుండా బయట ఉండకూడదని 5గురు సభ్యులు ఉన్నా ఒక సంఘము గా ఏర్పాటు చేయాలనీ వీరికి కావాల్సిన సదరం సర్టిఫికెట్స్ మరు పరికరాలు అమర్చడం ఆరోగ్య కార్యక్రమం సి ఐ ఎఫ్ లోను బ్యాంకు లింకేజీ లాంటి సౌకర్యాలు కల్పించడం చేయబడుతుందని అలాగే 13 సంవత్సరాల నుండి 18 ఇయర్స్ సంవత్సరాలవరకు వయసు కలిగిన బాలికలతో కిషోర భాలికల సంఘాలు ఏర్పాటు చేయాలనీ వారి వారి వయసుకు దగ్గట్టు వారికొచ్చే సమస్యలు ఈ బాలికలు మోసపోకుండా ఉండేందుకు ధైర్యం వారికి చట్టాల పై అవగహన ఆరోగ్యం పై అవగాహనా మోసపోయినప్పుడు ఎదురుకునే ధైర్యం ఆలోచన ఎవరి వలన ఎలాంటి సమస్యలకు పరిష్కారం దొరుకుందో తెలియజేసే కార్యకమాలు నేర్పించబడుతుందని జ. ఈ కార్యక్రమం లో dr. అరుంధతి dm &ho. addl. Drdo శ్రవణ్ కుమార్ జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు IB DPM రామలింగయ్య అందరూ DPM లు APM లు CC లు అన్ని మండల సంఖ్యా ఆఫీస్ బేరర్స్ పాలుగొన్నారు. ఈ కార్యక్రమాలు 13-08-25 రోజు అన్ని మండలాల్లో 14-08-25 రోజు అన్ని గ్రామాలల్లో ఈ అవగహన కార్యకలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేసినారు.

# రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు




**మిర్యాలగూడ ఆగస్టు 12 ( నినాదం):** మండలంలోని కిష్టాపురం, గూడూరు గ్రామంలో, ఎస్పీ శ్రీ శరత్చంద్ర పవర్ ఐపీఎస్ ఆదేశాల అనుసారం, మంగళవారంరోడ్డు ప్రమాదాలు వాటి నివారణ చర్యలు గురించి మిషన్ ఆర్ ఆర్ ఆర్, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమం నందు, మిర్యాలగూడ రూరల్ సిఐ పిఎన్డి ప్రసాద్ , రూరల్ ఎస్సై ఏం లక్ష్మయ్య, నల్గొండ DTRB కేఎం రాజు, జాగృతి కళాబృందం ఇన్చార్జి హెడ్ కానిస్టేబుల్ హుసేన్, EMRI డాక్టర్. సైదులు మరియు స్వప్న అదేవిధంగా, DTRB సిబ్బంది మరియు రూరల్ పిఎస్ సిబ్బంది పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో 150 మంది కిష్టాపురం మరియు గూడూరు గ్రామస్తులు పాల్గొన్నారు వీరందరికీ రోడ్డు ప్రమాదాలు వాటి నివారణ చర్ల గురించి అవగాహన కల్పించడం జరిగింది.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చింతపల్లి, ఆగష్టు 12(నినాదం):** అఖిల భారత విద్యార్థి సమాఖ్య 90 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంశోద్దీన్. ముఖ్యఅతిథిగా హాజరై శ్వేత-అరుణ పతాకాన్నిఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య భారతదేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘమని అన్నారు. 1936 ఆగస్టు 12న ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని, లక్నో నగరంలోని బెనారస్ యూనివర్సిటీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పురుడోసుకున్నదనిఆయన తెలిపారు. నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యల పట్ల పోరాడుతున్న ఏకైక విద్యార్థి సంఘం ఏ ఐ ఎస్ ఎఫ్. మాత్రమేనని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి వలవోజు శివ,నాయకులు మహేష్, శ్రీకాంత్, అరవింద్, మల్లేష్,శివ,కిరణ్, అంజలి, ఝాన్సీ, మాదవి, అనూష, శోభ,తదితరులు పాల్గొన్నారు.

## అర్థం లేని ఆరోపణలు మానుకోవాలి

**హెచ్ఎంఎస్ నాయకులు**

**భూపాలపల్లి ఆగష్టు 12, (నినాదం):** హెచ్ఎంఎస్ యూనియన్, జాగృతి సంస్థపై ఐఎన్ టియుసి నాయకులు జనప్రసాద్ అవగాహన లేకుండా అర్థం లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని హెచ్.ఎం.ఎస్ యూనియన్ నాయకులు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కారుణ్య నియామకాల ద్వారా ఎక్కువ మంది కార్మికులు మెడికల్ బోర్డులో అన్ఫిట్ అయి తమ వారసులకు ఉద్యోగాలు పొందే విధంగా జాగృతి నాయకురాలు కల్వకుంట్ల కవిత కృషి చేసిందన్నారు. కవిత పెట్టిన భిక్ష వల్లనే జనక్ ప్రసాద్ లాంటి వాళ్లు కారుణ్య నియమాకాలు కరప్షన్ నియామకాలుగా జరిగిందన్నారు. సింగరేణి పరిరక్షణ కార్మికుల హక్కుల సాదన కోసం జాగృతి సంస్థ హెచ్. ఎం. ఎస్ యూనియన్ పోరాటాలు చేయడానికి నిర్ణయం తీసుకుంటే జనక్ ప్రసాద్ జీర్ణించుకోలేకపోతున్నాడన్నారు. గత 2017లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐ.ఎన్.టి.యు.సి సంఘాన్ని కార్యకర్తల మనోభావాలకు వ్యతిరేఖంగా పోటీ చేసే దమ్ములేక ఎ.ఐ.టి.యు.సి సంఘానికి అమ్ముడు పోయిన విషయం కార్మికులు మర్చిపోలేదని, 2008లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున లేస్తున్న సమయంలో జనక ప్రసాద్ ఆంధ్ర వలసవాదుల పంచన చేరి ఐ.ఎన్.టి.యు.సిని గాలికి వదిలివేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. 1998లో జనక ప్రసాద్ను నమ్ముకున్న సింగరేణి అల్ అసోసియేషన్ జాయింట్ యాక్షన్ కమిటీ యూనియన్లను సర్వనాశనం చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికే ఐ.ఎఫ్.టి.యు, ఏ.ఐ.ఎఫ్.టి.యు సింగరేణి ఉద్యోగుల సంఘం లాంటి సంఘాలతో ఐక్య కూటమిగా ఏర్పడడం జరిగిందని, అందులో భాగంగనే జాగృతి సంస్తతో జతకట్టి ఐక్య కూటమిని మరింత బలోపేతం చేసి సింగరేణి పరిరక్షణ కార్మిక హక్కుల సాధన కోసం పోరాటాలు చేయడానికి నిర్నయం తీసుకోవడం జరిగిందన్నారు. ఐక్య కూటమిగా ఏర్పడితే అమ్ముడు పోయినట్లుగా అవగాహన లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సెక్రటరీ జూపెల్లి మల్లేష్, అసిస్టెంట్ సెక్రటరీ పోతుల నర్సయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహంకాళి తిరుపతి, నాయకులు పులిపాక చంద్రశేఖర్, రేగుంట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

**మెడికల్ ఆఫీసర్ యమున**




**మంగపేట, ఆగష్టు 12 ( నినాదం) :** క్షయ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున అన్నారు. టిబి ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నరసింహ సాగర్ ఆరోగ్య ఉపకేంద్రంలో క్షయ వ్యాధికి సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిన్నపాక యమున మాట్లాడుతూ రెండు వారాల పాటు దగ్గు, సాయంత్రం జ్వరం, ఆకలి తగ్గటం, బరువు తగ్గటం వంటివి క్షయ వ్యాధిగా గుర్తించవచ్చని తెలిపారు. క్షయ లక్షణాలు ఉన్నవారు వైద్య పరీక్షలు చేయించుకోని చికిత్స తీసుకోవాలని అన్నారు. క్షయ వ్యాధిపై భయం వీడాలని సూచించారు. క్షయ వ్యాధి లక్షణాలు వారం రోజులకు మించిన దగ్గుతూ పాటు తెమడ, దమ్ము ,జ్వరం ఉన్న 34 మందికి తెమడ పరీక్షలను నిర్వహించారు. అనంతరం చాతి ఎక్స్ రే నిమిత్తం వారిని ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి పద్మ, ఏఎన్ఎం సారమ్మ, ఆశా కార్యకర్తలు గాదె అనిత తదితరులు పాల్గొన్నారు.

# వినాశనకర విధానాలతో.. దూరమవుతున్న విద్య, వైద్యం



**నర్సంపేట, ఆగష్టు 12(నినాదం):** వినాశనకర విధానాలతో ప్రజల అభివృద్ధికి ఉచితంగా అందించాల్సిన విద్య, వైద్యం కార్పొరేట్ శక్తుల చేతుల్లో బందీగా పేద మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షగా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక రెడ్డి, ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. మద్దికాయల ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా విద్య, వైద్యం- ప్రభుత్వ రంగం అనే అంశంపై రాష్ట్ర సదస్సు ఎ ఐ ఎఫ్ డి వై - ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి పల్లె మురళి ల అధ్యక్షతన హనుమకొండ ప్రెస్ క్లబ్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఓంకార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ రాష్ట్ర సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొఫెసర్ వినాయక రెడ్డి, రవి మాట్లాడుతూ సామాజిక అభివృద్ధి ఆర్థిక అభివృద్ధి జరిగినప్పుడే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. కానీ వాటికి మూల కారణమైన విద్య, వైద్యాన్ని వ్యాపారంగా మార్చి దోచుకునేందుకు పాలకవర్గాలు వీలు కల్పించిందన్నారు. 1991లో తీసుకువచ్చిన నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా ప్రైవేటీకరణ, సరళీకరణ,ప్రపంచీకరణ పేరుతో విచ్చలవిడిగా ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతిలిచ్చి ఇష్టానుసారంగా దోచుకునేందుకు విధానా రూపకల్పన చేశారన్నారు. ఈక్రమంలో ప్రభుత్వ విద్యాసంస్థలను ఆస్పత్రులుగా పూర్తిగా నీరుగార్చే విధంగా బడ్జెట్ కేటాయింపులు తగ్గించి,మౌలిక సదుపాయాలు కల్పించకుండా పరోక్షంగా ప్రైవేటు విద్యా వైద్య వ్యవస్థలను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా కష్టజీవులైన పేద మధ్యతరగతి ప్రజలకు విద్య వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. కనీస నిబంధనలను పాటించకపోయిన ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా వైద్య రంగాలను బలోపేతం చేసే విధంగా బడ్జెట్లో కనీసం 10 శాతం నిధులను కేటాయించి పేద విద్యార్థులు చదువుకోవడానికి ప్రజల వైద్యానికి తగిన తోడ్పాటు అందించాలని డిమాండ్ చేశారు. ఓంకార్ శత జయంతి వార్షికోత్సవాల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా విద్య,వైద్య రంగాలను ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పాలకులపై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల రాష్ట్ర నిర్మాణ బాధ్యులు పెద్దారపు రమేష్, వస్కుల మట్టయ్య,రాష్ట్ర కార్యదర్శులు వనం సుధాకర్,గడ్డం నాగార్జున, బాలికల రాష్ట్ర కన్వీనర్ మాస్ సావిత్రి,వివిధ ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు గోనె కుమార స్వామి,ఎన్ రెడ్డి హంసారెడ్డి, కుంభ%శీ% సుకన్య,నర్ర ప్రతాప్,మంద రవి,ఐక్య ప్రజానాట్య జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, తాండ్ర కళావతి, ఇస్లావత్ దశరథ్ నాయక్, పోతుగంటి కాశి, టీ.కుమార్, గడ్డం శ్రీకాంత్, సుల్తానా బేగం, పొలబోయిన రాజు, మార్త నాగరాజు, రజియా బేగం,ఐతమ్ నగేష్, మలోతు సాగర్. ముక్కెర రామస్వామి తదితరులతోపాటు ఆయా సంఘాల రాష్ట్ర కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశం కోసం పోరాడిన ఘన చరిత్ర ఏఐఎస్ఎఫ్దే..

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జ్ రమేష్




**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 12 (నినాదం):** దేశ ప్రజల స్వాతంత్ర్యం కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఘన చరిత్ర ఏఐఎస్ఎఫ్ దేనని ఏఐఎస్ఎఫ్ వనపర్తి జిల్లా ఇంచార్జ్ రమేష్, మాజీ విద్యార్థి నేత గోపాలకృష్ణ అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అరుణ పతాకాన్ని రమేష్ ఆవిష్కరించారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రమేష్, గోపాలకృష్ణ మాట్లాడారు. 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లక్నో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందని అన్నారు. నేటికి 90 వసంతాలు గడిచిందని, విద్యార్థుల హక్కుల కోసం దేశ స్వాతంత్రం కోసం ఏఐఎస్ఎఫ్ ఆనాడు పోరాడిందన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన చరిత్ర, 90 వసంతాల సుదీర్ఘ ప్రయాణం దేశంలో మరే విద్యార్థి సంఘానికి లేదన్నారు. ఏఐఎస్ఎఫ్ మొదటి మహాసభకు స్వాతంత్ర సమరయోధుడు మహమ్మదల్లి జిన్న అధ్యక్షతన జరిగిందన్నారు. ఐకే గుజ్రాల్, అటల్ బిహారీ వాజ్పేయ్ వంటి ప్రధాన మంత్రులు ఏఐఎస్ఎఫ్ లో రాజకీయ ఓనమాలు దిద్దిన వారేనని, దేశంలో ఎంతోమంది ముఖ్యమంత్రులు, మంత్రులు అయ్యారన్నారు. స్వాతంత్రం అనంతరం ప్రభుత్వ విద్య పరిరక్షణ, విద్యార్థుల సంక్షేమం, విద్యాసంస్థల్లో మౌలిక వసతులు, విద్యార్థుల దోపిడీకి వ్యతిరేకంగా నిరంతర పోరాటాలు కొనసాగిస్తూ వస్తుందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఏఐఎస్ఎఫ్ ఉద్యమించిందని, తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిందన్నారు. కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, విద్యార్థులకు ఇవ్వవలసిన రూ. 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వలేదన్నారు. విద్యాహక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లను పెంచాలని, ఫీజులను నియంత్రించాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ తాలూకా కార్యదర్శి వంశీ, మాజీ విద్యార్థి నేతలు లక్ష్మీనారాయణ, మహేష్, చందు, విష్ణు, శివ యాదవ్, చరణ్, నరేష్, బన్నీ, సాయి చరణ్, అశోక్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర సత్యం అణచివేత నుంచి ఆవిర్భవించిన అగ్ని పర్వతం

- ఎర్ర సత్యం విగ్రహాన్ని పెబ్బేరులో ఏర్పాటు చేస్తాం
- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 12 (నినాదం):** స్వర్గీయ ఎమ్మెల్యే ఎర్ర సత్యం అణచివేత నుంచి ఆవిర్భవించిన అగ్నిపర్వతం అని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం ఎర్ర సత్యం వర్ధంతి సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకి అన్యాయం జరిగితే సత్యం అన్న వెంటనే స్పందించి న్యాయం చేసేవారని, ప్రజలే కుటుంబంగా భావించి జీవితం మొత్తం పేదల కోసమే పనిచేశారని కొనియాడారు. బీసీ పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలో ఎర్ర సత్యం విగ్రహం ఏర్పాటు చేస్తామని తెలిపారు. సత్యమన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, కొత్తకోట మండల అద్యక్షులు అంజన్న యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్ గౌడ్, నాయకులు చెలిమిల్ల రామన్ గౌడ్, మ్యాదరి రాజు, యశ్వంత్, జనార్ధన్ గౌడ్, రాజు గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు

## లిఫ్టులకు ప్రత్యేక విద్యుత్ లైన్లు ఏర్పాటుచేయాలి



**మిర్యాలగూడ ఆగస్టు 12 ( నినాదం):** నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టు పరిధిలో ఉన్న ఎత్తిపోతల పథకాల చివరి భూములకు సాగు నీరు అందించాలని తెలంగాణ లిఫ్ట రైతుల సంఘం అధ్యక్షులు పాదూరి శశిధర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ఎత్తిపోతల పథకాలకు, వ్యవసాయ బావుల మోటర్లు కు కలిపి ఒక్కటే లైన్లు ఉండటం వలన వ్యవసాయ బావులకు మాదిరిగానే, లిఫ్టులకు 9 గంటలు విద్యుత్ అందించేవారు. దీంతో చివరి ఆయకట్టుకు నీరు అందకుండా పంట పొలాలు బీడ్లుగా ఉండేవన్నారు. సిపిఎం, రైతు సంఘాల ఆధ్వర్యంలో చివరి భూములకు నిరందించే కొరకై అనేక పోరాటాలు చేసి అప్పటి ప్రభుత్వాన్ని ఒప్పించి ఎన్ఎస్పీ శాఖ నిధుల ద్వారా సబ్స్టేషన్ల నుండి నేరుగా ప్రతి లిఫ్టుకు విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుండి కొంత కాలం వరకు చివరి భూములకు నీరు అందించారు. కానీ 2022- 23 లో సాగర్ ప్రాజెక్టులో నీరు లేనప్పుడు లిఫ్టులు ఖాళీగా ఉన్నప్పుడు దాని సాకుతో వ్యవసాయానికి మంజురైనా ట్రాన్స్ఫార్మర్లకు అదనంగా విద్యుత్తు లైను వేయకుండా లిఫ్టుల పైనే లైన్లు వేసి విద్యుత్ అధికారులు చేతులు దులుపుకున్నారు. దీనిపై లిఫ్ట్ రైతంగం అభ్యంతరం తెలిపినప్పటికీ మా శాఖ లైన్లు, మా ఇష్టం మాకు తెలుసులే...మీకు కావలసింది కరెంటే గదా అని నిర్లక్ష్యం సమాధానం చెప్పారని ఆరోపించారు. అలాగే వారి నిర్లక్ష్యం వలన లిఫ్టు రైతులకు నిరంతరం కరెంటు అందించే అవకాశం లేకుండా పోయిందని విమర్శించారు. దీంతో చివరి ఆయకట్టుకు సాగు నీరు అందక చివరి భూముల బీడ్లుగా మరే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే లిఫ్టులకు ఉన్న వ్యవసాయ విద్యుత్ కలెక్షన్లు నైనా తొలగించాలని, లేకపోతే లిఫ్టులకు ప్రత్యేక లైన్లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై అధికారులు స్పందించి లిఫ్టులకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేసి నిరంతరం కరెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని లిఫ్టు రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు కందుకూరి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిలుట్ల సైదులు, భాషా తదితరులు పాల్గొన్నారు.

## పాలసీనాపై ఇజ్రాయిల్ యుద్ధం వెంటనే ఆపాలి

- ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్



**వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 12(నినాదం):** పాలస్తీనా పై ఇజ్రాయిల్ యుద్ధం వెంటనే ఆపాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్ డిమాండ్ చేశారు. పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులకు వ్యతిరేకంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో మంగళవారం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. యుద్ధం వద్దు..శాంతి ముద్దు, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎత్తం మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ లు మాట్లాడారు. అమెరికా అండతో పాలస్తీనా పై ఇజ్రాయిల్ ప్రభుత్వం దాడులు చేస్తుందన్నారు. పిల్లలు, వృద్ధులు, డాక్టర్లు నర్సులు సిబ్బందిపై దాడుల్లో సుమారు 60 వేల మంది పాలస్తీనావాసులు మరణించారన్నారు. యుద్ధం దేనికి పరిష్కారం చూపదని, ఆకలి, పేదరికం, వస్తువుల ధరలు, నిరుద్యోగం పెరుగుతాయన్నారు. గజాలో చికిత్స కు అవసరమైన ఔషధాలు, వస్తు సామాగ్రి కొరత ఏర్పడిందని, ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని యుద్ధాన్ని ఆపాలన్నారు. ప్రపంచ ప్రజలు పాలస్తీనా పక్షాన నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో చందు, వంశీ, విష్ణు, నరేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టు, ఐడీ కార్డ్స్ పంపిణీ



**పాలకీడు, ఆగష్టు 12 ( నినాదం):** పాలకీడు మండల కేంద్రంలో ఎంపీ,పీఎస్ పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచి బైరెడ్డి నాగలక్ష్మి జితేందర్ రెడ్డి, స్కూల్ పిల్లలకు ఐడి కార్డ్, టై బెల్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అతను మాట్లాడుతూ ప్రైమరీ స్కూల్ పిల్లలకు హై స్కూల్ పిల్లలకు కార్పొరేట్ స్కూల్ కు దీటుగా గవర్నమెంట్ స్కూల్లో కూడా విద్య బోధిస్తున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. చదువు విషయంలో పిల్లలకి ఎప్పుడు నా వంతు సహకారం ఉంటుందని తెలియజేశారు. ఇదే కాకుండా పిల్లలకి ఏ విధమైనటువంటి సహకారమైన చేయటానికి నేను ముందుంటాను అని హామీ ఇచ్చారు. ముందు ముందు రోజులలో స్కూల్లో పిల్లలు ఎక్కువ మంది వచ్చే విధంగా చూడాలని ఎంఈఓ కి తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు బాబు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయురాలు, అటెండర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం 13 ఆగస్టు 2025



## మంథనిలో తీవ్ర ఎరువుల కొరత...

**వేరే మందు బస్తా తీసుకుంటేనే యూరియా బస్తా ఇస్తాం**

**ఫెర్టిలైజర్స్ యజమానుల ఇష్టారాజ్యం**


**పట్టించుకోకుండా చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు**

**అధిక ధరలకు యూరియా విక్రయిస్తున్న ఫెర్టిలైజర్ దుకాణాలపై చర్యలేవి**



**మంథని, ఆగస్టు 12 (నినాదం):** ఒకవైపు ప్రభుత్వం యూరియా కొరత లేదు అని స్పష్టం చేసినప్పటికీ పెద్దపెల్లి జిల్లా మంథని లో మాత్రం దీనికి విరుద్ధంగా నడుస్తుంది . మంథని లో ఉన్న అన్ని ఫెర్టిలైజర్స్ దుకాణాలలో యూరియా కొరత ఉందని రైతులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు . ఏదైనా ఒక మందు బస్తాను లేదా గంట మందును తీసుకుంటేనే యూరియా ఇస్తామని షాప్ యజమానులు చెబుతున్నారని ఆ మందుతో అవసరం లేకున్నా కేవలం యూరియా కోసమే ఆ మందు వేల రూపాయలు పెట్టి కొనవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా కావలసిన రైతులు గత్యంతరం లేక షాప్ యజమానులు చెప్పిన విధంగా కొంటున్నారు. జిల్లా మండల సంబంధిత అధికారులకు ఈ విషయం తెలిసినా కూడా షాప్ యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా కొరతను ఉన్నట్లు సృష్టించి ఫెర్టిలైజర్స్ షాప్ యజమానులు లక్షల్లో ఆదాయం పొందుతున్నారు . ఫెర్టిలైజర్ షాపుల్లో నిల్వ ఉన్న యూరియాను కూడా అధిక ధరలకు విక్రయించడం వలన రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా కోసం పడికాపులు కాస్తున్నారు. ఇకనైనా రైతుల బాధను అర్థం చేసుకొని మంథనిలో యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు వేడుకుంటున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సైతం ఫర్టిలైజర్ షాపులపై చర్యలు తీసుకొని యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. పురుగు మదుల దుకాణాలలో వ్యవసాయ అధికారులు తనిఖీలు అంతంత మాత్రం గానే జరుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సదరు అధికారులు స్పందించి ఇప్పటికైనా యూరియా కొరత లేకుండా పురుగు మందుల దుకాణంలో తనిఖీలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## ఆలయానికి వెండి వితరణ



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 12(నినాదం):** శ్రీరాంపూర్ కాలనీలో శ్రీ భక్తాంజనేయ ఆలయంకు ఓ భక్తుడు వెండిని వితరణ గా అందజేశాడు. శ్రావణ మాసం సంకష్ట చతుర్థి నీ పురస్కరించుకోనీ పేరుకి స దానందం మౌనిక దంపతు లు ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అరకిలో వెండి ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అర్చకులు సత్యనారా యణ శర్మ గారు ఆలయ కమిటీ మెంబర్స్ మల్లెతుల రాజేంద్రపాణి తోట సురేష్ జాపతి సతీష్ శ్రీకాంత్ ఉపేందర్ ఎస్ సతీష్ లు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సుభిక్ష పాలన

## పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుభిక్ష పాలన అందిస్తున్నారని, ప్రజా సంక్షేమంలో కొత్త ఒరవడిని సృష్టించారని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని గుల్ మోహర్ కాలనీ, లక్ష్మీ విహార్ ఫేస్ 1, నల్లగండ్ల హుడా కాలనీ, డైమండ్ హైట్స్, టీఎన్జీ వోస్ కాలనీ, నానక్ రామ్ గూడ, రాయదుర్గంలో అర్బన్ స్కై పానచ్చే అపార్ట్మెంట్ నుండి నాల వరకు, కాజాగుడా కాలనీలలో రూ. 5 కోట్ల 42 లక్షల రూపాయలతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణం పనులకు అలాగే వరద నీటి కాల్వ నిర్మాణం పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. స్థానికంగా చేపట్టే పలు అభివృద్ధి పనులలో నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**నిరు పేదల ఆరోగ్య పెన్నిధి ముఖ్యమంత్రి సహాయ నిధి : పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరు పేదల ఆరోగ్య పెన్నిధి అని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్ కాలనీకి చెందిన మోడలులం ఆంజనేయులు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, రూ.25,000 మంజూరు అయింది. మంజూరైన ఆర్థిక సహాయాన్ని మంగళ వారం పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ లబ్దిదారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని అన్నారు. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఆయన పునరుద్ఘాటించారు. అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని అన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకి సహకారం అందించిన ఆరెకపూడి గాంధీకి బాధితు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నాయకులు పురెందర్ రెడ్డి, చంద్రమోహన్ సాగర్, శివ సాగర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు చెక్‌పోస్ట్‌లో ముమ్మర తనిఖీలు





**రానున్న స్వసంత్ర దినోత్సవం సందర్భంగా**

**జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తనిఖీలు**

**చెన్నూరు ఆగస్టు 12 (నినాదం న్యూస్):** కోటపల్లి మండలం రాపన్ పల్లి అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద రానున్న స్వతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు నిర్వహించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు భాగంగా ఈ తనిఖీలు నిర్వహించినట్టు ఏసిపి పేర్కొన్నారు వచ్చిపోయే వారి వివరాలు మరియు వాహనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు ఎవరైనా వ్యక్తులు అనుమానస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు కోరారు ఈ వాహన తనిఖీల్లో చెన్నూర్ రూరల్ సీఐ బన్సిలాల్ ఎస్ ఐ రాజేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ గోడ ప్రతులు విడుదల



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 12(నినాదం):** కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలో పీఆర్టీయూ ఆధ్వర్యంలో గోడప్రతులను విడుదల చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్ హక్కు ను కాలరాస్తూ... ఒకటి సెప్టెంబర్ 2004 నాడు ప్రవేశపెట్టిన కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమును రద్దు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో సెప్టెంబర్ 2004 నుండి ప్రారంభించిన కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలని కోరుతూ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి పిలుపుమేరకు పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటిన హైదరాబాద్ ఇందిరా పార్కులో భారీ నిరసన మహా ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగిందనీ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిఆర్టియు సంఘ నాయకులు కోరారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏటుకూరి శ్రీనివాసరావు , సునార్కర్ అనిల్ కుమార్, టీఎన్జీవో అధ్యక్షులు రాజశేఖర్, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆడె ప్రకాష్, పాల్గొన్నారు.

## రాబోయే 2 రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు12(నినాదం):** రానున్న 2 రోజుల పాటు పెద్దపల్లి జిల్లాలో భారీ,అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంద ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ సూచనల మేరకు బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా మన పెద్దపల్లి జిల్లాలో ఆగస్టు 13,14 తేదీలలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. అత్యంత వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమ త్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. నీటి వనరులలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎక్కడ ఎటువంటి ప్రమా దాలు జరగ కుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి




**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 12 (నినాదం):** మేడ్చల్ లో ఈ నెల 20 నుంచి 22 వరకు వరకు జరుగనున్న సిపిఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని మండల కార్యదర్శి జోగుల మల్లయ్య పేర్కొన్నారు. మంగళవారం నస్పూర్ లోని నర్సయ్య భవన్ లో రాష్ట్ర మహాసభల గోడప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా, జాతీయ కార్యదర్శి నారాయణ పాల్గొంటారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు మహాసభల విజయవంతానికి సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి లింగం రవి, నాయకులు మిర్యాల రాజేశ్వరరావు, రవీందర్ , రామన్న, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్‌లో ఆక్రమణలపై కొరడా



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 12 (నినాదం):** శ్రీరాంపూర్ బస్టాండ్ రహదారి పక్కన హొటళ్ళు, ఇతర వ్యాపార సముదాయాలు వెలువడడంతో రోడ్డు ఇరుకుగా మారింది. ప్రజలు, వాహన దారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇది గమనించిన శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్ రహదారి ఆక్రమణలపై కొరడా ఝులిపించారు. మంగళవారం శ్రీరాంపూర్ జాతీయ రహదారిపై వ్యాపారం చేస్తున్న తోపుడు బండ్లు, తాత్కాలికంగా వేసిన షెడ్లను తొలగించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రహదారి పక్కన దుకాణాలు ఉండడం వల్ల ప్రజలు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హైవేపై వాహనాలు నిలిపివేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రహదారికి ఇరువైపుల దుకాణాలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఎస్సై లక్ష్మీ ప్రసన్న పోలీసులు పాల్గొన్నారు.

## చెన్నూరు పట్టణంలో పోలీసుల నాకా బంది



**చెన్నూరు ఆగస్టు 12 (నినాదం న్యూస్):** చెన్నూరు పట్టణ కేంద్రంలో రానున్న స్వసంత్ర దినోత్సవ సందర్భంగా చెన్నూర్ పట్టణంలో ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా చెన్నూరు పట్టణ సీఐ దేవేందర్ రావు ఆదేశాల మేరకు రాయ చెట్టు పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ పరిధిలో ఎస్ఐ శాం పటేల్ ఆధ్వర్యంలో నాక బంది నిర్వహించారు అనంతరం చెన్నూర్ పట్టణంలోని జగన్నాథ్ లార్జును తనిఖీ చేసి లార్జ్ కు వచ్చి పోయే వారి వివరాలు తెలుసుకున్నారు....

# పాత పద్ధతిలోనే, పది పరీక్షల నిర్వహణ

**గురుదక్షిణ, ఇతర, సంఘాల నిరసనతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం**

**గత సంవత్సరం వంద మార్కులకు పరీక్షల నిర్వహణ**

**సంఘాల నిరసన వల్లే**

**2025- 26 పది పరీక్షలు పాత పద్ధతిలోనే దిగివచ్చిన ప్రభుత్వం**



**సుల్తానాబాద్,ఆగస్ట్ 12 (నినాదం):** తెలంగాణ రాష్ట్రంలో విద్యా శాఖ మంత్రి లేని లోటు స్పష్టంగా కనిపిస్తోంది. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది పదో తరగతి పరీక్షలను అంతర్గత మార్కులు (ఇంటర్నల్ మార్క్స్) లేకుండా, మొత్తం 100 మార్కులకు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ నిర్ణయం విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడి పెంచుతుందని గుర్తించిన గురుదక్షిణ అ ధ్యక్షులు నారామల్ల విజయ్ కుమార్, వర్కింగ్ ప్రె సిడెంట్ మద్ది పద్మ,ఇతర ఉపాధ్యాయ సంఘాలు దీనిపై గట్టిగా నిరసన వ్యక్తం చేశాయి. గతంలో ఉన్న 20 మార్కుల ఇంటర్నల్ విధానాన్ని పునరుద్ధ రించాలని, దీనివల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుం దని వారు విద్యాధికారులకు వినతి పత్రాలు సమ ర్పించారు. ఉపాధ్యాయ సంఘాల నిరసనలో ఉ న్న వాస్తవాన్ని గ్రహించిన ప్రభుత్వం, ఉన్నతాధికారులతో చర్చించి, 2025–26 విద్యా సంవత్సరాని కి పాత పద్ధతిలోనే 20 మార్కుల ఇంటర్నల్ తో పరీక్షలు నిర్వహించేందుకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో 80 మార్కులకు మాత్రమే ఎక్స్టర్నల్ పరీక్షలు జరుగుతాయి. విద్య, వైద్యం, వ్యవ సాయం వంటి కీలక రంగాలపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఈ సంఘా లు అభిప్రాయపడ్డాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లుగడిచినా,విద్యాశాఖ మంత్రినిని యమించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. విద్యార్థుల ఆత్మహత్యలు, గురుకులాల్లో నాసిరకం భోజనం వంటి సమస్యలు ఎదురవుతున్నప్పటికీ, ప్రభు త్వంలో చలనంలేదని విద్యార్థి సంఘాలు ఆరోపి స్తున్నాయి. ఏదేమైనా, ఉపాధ్యాయుల విన్నపాన్ని ప్రభుత్వం పరి గణనలోకి తీసుకోవడం పట్ల గురు దక్షిణ వ్యవస్థాపక అధ్యక్షులు నారా మళ్ల విజయ్ కుమార్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం పదో తరగతి విద్యార్థులకు ఎంతో ఊర ట కలిగించే అంశమని ఆయన పేర్కొన్నారు.


## అనిశాకు చిక్కిన జూనియర్ అసిస్టెంట్



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 12(నినాదం):** లంచాలకు అలవాటు పడిన ఓ అధికారి అవినీతి నిరోధక శాఖ(అనిశా)కు చిక్కాడు. ఓ వ్యక్తి నుంచి డబ్బులు తీసుకుంటూ అనిశాకు చిక్కాడు. ఆదిలాబాద్ ఏసీబీ డీఎస్పి మధు తెలిపిన వివరాల ప్రకారం.. గడియారం శ్రీనివాస్ అంగ రాజు పల్లి పీహెచ్సీ లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ కోటపల్లికి ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. ఓ వ్యక్తికి డీఏ నిధులు విడుదల కోసం డబ్బులు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నీ ఓ హొటల్ వద్ద రూ.6 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఎవరైనా అధికారులు లంచం అడుగుతే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం అందించాలని పేర్కొన్నారు.

## సిర్పూర్ కాగజ్ నగర్‌లో వందే భారత్ ఎక్స్ప్రెస్‌కు హాల్టింగ్ ఇవ్వాలి

**- డా.పాల్వాయి హరీష్ బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 12(నినాదం):** సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో మంగళవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఎస్.కే శ్రీవాస్తవను కలిసి రైల్వేకు సంబంధించిన పలు ప్రతిపాదనలను సమర్పించినట్లు సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. సికింద్రాబాద్ - నాగపూర్ వందే భారత్ ఎక్స్ప్రెస్ కు సిర్పూర్ కాగజ్ నగర్ రైల్వే స్టేషన్లో హాల్టింగ్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. కాగజ్ నగర్ రైల్వే స్టేషన్ లో ఆధునిక సదుపాయాల కల్పన కోసం నిధులు కేటాయించాలని జీఎం ను కోరగా సానుకూలంగా స్పందించారని, రూ.19 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారనీ తెలిపారు. కాగజ్ నగర్ పట్టణంలోని సంజీవయ్య కాలనీ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన మొదలు పెట్టి పూర్తి చేయాలని కోరగా అందుకు జీఎం స్పందిస్తూ రూ.9 కోట్ల అంచనాతో రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు పూర్తి అయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. చింతగూడ మరియు ఈజ్గాం లైన్ క్రాసింగ్ ను ఎత్తివేసి ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కోరగా అందుకు జీఎం స్పందిస్తూ రూ.120 కోట్ల అంచనాతో రైల్వే స్పెషల్ ప్రాజెక్టుగా ఈ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణాన్ని చేపట్టనున్నామని, త్వరలో టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాలలో
# సకల సదుపాయాలతో విద్యాబోధన

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**ఆసిఫాబాద్ ,ఆగస్టు 12( నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యా బోధన అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని కెరమెరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులు, విద్య బోధన, ఆహారం నాణ్యత, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న భోజనంలో పోషక విలువలతో కలిగిన మెనూ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. తరగతి గదులలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అందిస్తున్న పాఠ్యాంశాల బోధన తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు పట్టికను పరిశీలించి విద్యార్థులు ప్రతి రోజు పాఠశాలకు హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో నిర్మించుకోవాలని, పనులు త్వరగా ప్రారంభించేలా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల విద్యాధికారి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి పాఠశాలల నిర్వహణ, విద్యా ప్రమాణాల మెరుగుదలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం 13 ఆగస్టు 2025


## జనక్ ప్రసాద్‌వి అర్థం పర్థం లేని ఆరోపణలు



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 12 (నినాదం) :** ఐఎన్టీయుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ అర్థం పర్థం లేని ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సారయ్య, వైస్ ప్రెసిడెంట్ అనిల్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ సింగరేణి పరిరక్షణ కార్మిక హక్కుల సాధన కోసం జాగృతి సంస్థ మరియు హెచ్ఎంఎస్ యూనియన్ ఐక్య పోరాటాలు చేయడానికి నిర్ణయం తీసుకుంటే జన ప్రసాద్ జీర్ణించుకోలేకపోతున్నాడనీ పేర్కొన్నారు. జాగృతి సంస్థతో జతకట్టి ఐక్య కూటమిని మరింత బలోపేతం చేసి సింగరేణి పరిరక్షణ కార్మిక హక్కుల సాధన కోసం పోరాటాలు చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఐక్యకూటమిగా ఏర్పడితే అమ్ముడుపోయినట్లుగా అవగాహన లేని ఆరోపణలు చేయడం మానుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర కనీస వేతనాల ప్రణాళిక చైర్మన్ గా ఎంతమందికి కనీస వేతనాలు ఇప్పించావు చెప్పాలని డిమాండ్ చేశారు.

## 15న రక్తదాన శిబిరం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 12 (నినాదం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా అటవీశాఖ కార్యాలయంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 15న రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అటవీ శాఖ అధికారి నీరజ్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రక్తదానం చేయాలనుకునే అటవీశాఖ సిబ్బందితోపాటు ప్రజలు కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రక్తదానం చేయడం ఇతరులకు ప్రాణదానం చేయడం లాంటిదని తెలిపారు. ఇతర వివరాల కోసం 9440810 099, 8019810398, 9110787432, 9494027575, 8639749842 నెంబర్లను సంప్రదించాలని, అధిక మొత్తంలో రక్తదాతలు హాజరు కావాలని ఆయన కోరారు.

## ఎఫ్‌సిఐ కార్మికురాలి మృతి



**జమ్మికుంట, ఆగస్టు 12 (నినాదం) :** జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని కొత్తపల్లి గ్రామానికి పారునందిని ప్రమీల(56) అనే మహిళ విధి నిర్వహణలో ఉండగా అకస్మాత్తుగా కింద పడిపోయింది. తోటి కార్మికులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపా రు. గత 25 సంవత్సరాలుగా ఎఫ్సీఐలో స్వీపర్ ఉద్యోగం పనులు చేస్తుందని ఆమె మృతి పట్ల ఎఫ్ సి ఐ మేనేజర్ కిషన్ సంతాపం వ్యక్తం చేశారు.

## నూతన ఎంపీడీవోను సత్కరించిన తెరాస నాయకులు



**వెల్గటూర్,ఆగస్ట్12(నినాదం):** వెల్గటూర్ మండల నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన కృపాకర్ ను మండల తెరాస నాయకులు మంగళ వారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో కృపాకర్ కు అభినందనలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరిం చారు.కార్యక్రమంలో మండల తెరాస పార్టీ అధ్యక్షుడు చెల్లూరి రామ్ చందర్ గౌడ్,పత్తి పాక వెంకటేష్,జూపాక కుమార్,ముల్కల్ల గంగారాం,పెద్దూరి భరత్,కొప్పుల విద్యా సాగర్,రంగు తిరుపతి,కొప్పుల సురేష్, పొడేటి రవి,కుశనపల్లి రవి,ఏపీవో అనిల్ పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై దిశానిర్దేశం

**-డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి**

**-నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**




నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 12 (నినాదం న్యూస్) మంగళవారం సాయంత్రం హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశ నిర్దేశం చేశారు. భారీ వర్షాల పరిస్థితి" పై, తదితర అంశాలపై, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ నుంచి మంత్రులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోనీ వీడియో కాన్ఫరెన్సు హాల్ నుండి అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో మాట్లాడుతూ.... వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన సూచనలను జిల్లా స్థాయిలో అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అత్యంత భారీ వర్షాల నేపథ్యంలో నాగర్ కర్నూలు జిల్లాలో అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు 24 గంటల్లో అందుబాటులో ఉండేలా కమాండ్ కంట్రోల్ రూమ్ ను నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్ ను 98667.56825 ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాలోని 20 మండలాలు, 4 మున్సిపాలిటీల్లో ప్రజలకు 24 గంటలు రెవిన్యూ, పోలీస్, మున్సిపల్, గ్రామ పంచాయతీ, నీటిపారుదల శాఖల అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారని, జిల్లాలో అత్యవసర విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు సెలవులు రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 1633 చెరువులు కుంటలు తెగకుండా నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ అప్రమత్తం చేశారు. జిల్లాలో ప్రజలు నది తీర ప్రాంతాల లోతట్టు ప్రాంతాలకు వెళ్ళకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడైనా పాఠశాలల్లో శిథిలావస్థలో ఉన్న భవనాల్లో తరగతి గదులను నిర్వహించవద్దని, విద్యార్థులను అలాంటి గదుల్లో విద్యార్థులను కూర్చోబెట్టకుండా ఉండాలని విద్యా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని చెరువులు సాగునీటి కుంటలు ప్రమాదకర స్థాయిలో ఉంటే నీటిపారుదల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేసేలా చర్యలు తీసుకోవాలని నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షం కారణంగా సమస్యలు తలెత్తే ప్రాంతాల నుంచి ఫిర్యాదు వచ్చినప్పుడు వెంటనే స్పందించి తగిన సహాయక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అధిక వర్షాలు కురిసే ప్రాంతాల లో ప్రజలను అప్రమత్తం చేసేలా అధికారులు ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లా లో కురుస్తున్న వర్షం నేపథ్యంలో వాటర్ వర్క్స్, విద్యుత్, పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. అత్యంత భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, ఇబ్బందులు ఎదురైతే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్కు ఫోన్ చేయాలని కలెక్టర్ భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం జరిగితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

## విద్యా వైద్యం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం




నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 12 (నినాదం) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వైద్యం ప్రభుత్వ రంగాలపై నిర్లక్ష్యం వహిస్తున్నాయని, ప్రైవేట్ కార్పొరేట్ వ్యాపారులకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ రంగ, సేవా సంస్థలను సేవా సంస్థలను పట్టించుకోవడంలేదని విద్యా వైద్య పరిరక్షణ కమిటీ సభ్యులు డాక్టర్ రవీంద్రనాథ్ సూరి, సీనియర్ జర్నలిస్ట్ బి.నరసింహ చారి అన్నారు. నగరంలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో విద్యా వైద్య పరిరక్షణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్య వైద్య రంగాలకు 10 శాతం చొప్పున కేటాయించాల్సి ఉందని, వైద్యరంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కి ఏ ప్రాతిపదికన రోగాన్ని నివారణకు ధరలు నిర్ణయిస్తున్నారని ప్రశ్నించారు. విద్య వైద్య రంగంలో రిఫరల్ ఇచ్చే వారి పై కఠినంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యా కు చట్టం పేర్కొన్నట్లుగా ప్రతి ప్రైవేట్ రంగంలో ఉన్న కార్పొరేట్ ప్రాథమిక స్థాయి నుంచి పీజీ వరకు పేదలకు ఉచితంగా విద్యను అందించాలన్నారు. అధిక ఫీజులను అరికట్టి నాణ్యమైన విద్యను అందించేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్యం అందకపోవడంతో ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు వైపు ముగ్గు చూపుతున్నారని, ప్రైవేట్ ఆస్పత్రుల్లో సౌకర్యాలు కల్పించి ప్రజలకు సేవలందించాలన్నారు. ఇలాంటి విషయాలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి. రామకృష్ణ, దేవారం, హుస్సేన్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**దమ్మపేట, ఆగస్టు 12(నినాదం):** మండల పరిధిలోని నాచారం గ్రామంలో ఏర్పాటు చేసిన దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహ ఆవిష్కరణలో మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలుగుజాతికీ, తెలుగుభాషకు దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. గిరిజన బడుగు బలహీన వర్గాలకు లక్షలాదిగా ఇళ్ళు కట్టించిన గొప్పతనం అతనికి దక్కిందన్నారు. రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. కొన్ని సాహసోపేత నిర్ణయాలు మహిళలకు ఆస్తి హక్కు, వెనుకబడిన కులాల వారికి రిజర్వేషన్లు, పురోహితులుగా ఎవరైనా ఉండవచ్చుననే అంశాలను తీసుకొచ్చారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ కు బాబాల, మాతల పిచ్చి లేదని దేవుని పట్ల అపారమైన భక్తి ఉందన్నారు.ఎన్టీఆర్ గిరిజన బడుగు బలహీన వర్గాల ఆశాకిరణం అని కొనియాడారు. అనంతరం విగ్రహ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నందమూరి రామకృష్ణ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఘనంగా శాలువాతో సన్మానించి శ్రీ సీతారామచంద్రస్వామి వారి మెమెంటోను అందజేశారు.

## పాఠశాలల్లో కృత్యాధార బోధన చేయాలి



**మల్లాపూర్, ఆగస్టు 12 (నినాదం):** ప్రాథమిక స్థాయి విద్యార్థులకు కృత్యాధార బోధన చేయడం ద్వారా అభ్యసన స్థాయి మెరుగుపడుతుందని మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ మండల కేంద్రం లో ప్రాథమిక పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులు మంగళవారం వారు బోధనకు ఉపయోగిస్తున్న బోధనోపకరణ కృత్యాలను మండల స్థాయి మేళ లో ప్రదర్శించారు. మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న 28 మంది ఉపాధ్యాయులు సుమారు 35 బోధనోపకార కృత్యాలను మేళాలో ప్రదర్శించినట్లు మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి తెలిపారు. అదే విధంగా ప్రతిరోజు విద్యాబోధనలో విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధనోపకరణాలను ఉపయోగించాలని కోరారు. జిల్లా స్థాయి మేళాకు పది మంది ని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు భాస్కర్, సీఆర్పీలు మహేశ్, దేవరెడ్డి, విజయ్ ప్రసాద్ వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

## అనిశెట్టి రజిత మృతి పట్ల తీవ్ర సంతాపం

**-తెలంగాణ సామాజిక రచయితల సంఘం**



**జమ్మికుంట, ఆగస్టు 12 (నినాదం):** ప్రముఖ కవి, రచయిత, ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక జాతీయ అధ్యక్షురాలు అని శెట్టి రజిత సోమవారం తీవ్ర అనారోగ్యానికి గురై మరణించడం పట్ల తెలంగాణ సామాజిక రచయితల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పసుల స్వామి తీవ్ర సంతాపం వ్యక్తం చేసినారు. హనుమకొండలో జన్మించి ,కాకతీయ విశ్వవిద్యాలయంలో చదువుకుని, అదే యూనివర్సిటీలో సీనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేసి ,ఉద్యోగ విరమణ పొంది కాళోజి నారాయణరావు స్ఫూర్తితో తన రచనలు ప్రారంభించారు. ఈమె కవిత్వం, కథ ,వ్యాస ,గేయ మొదలగు ప్రక్రియలలో రచనలు చేసి తనదైన ముద్ర వేసుకున్నారు. దాశరథి, సి నారాయణ రెడ్డి, కాళోజి నారాయణ రావు వంటి ప్రముఖుల ప్రశంసలు అందుకున్నారు. తెలంగాణ మలిదశ పోరాటంలో జయశంకర్ మార్గదర్శకత్వంలో ఆమె చురుగ్గా పనిచేశారు. ఇప్పటివరకు ఆమె 13 పుస్తకాలను ముద్రించడం జరిగింది. ఆమె మరణం తెలంగాణ సాహిత్య రంగానికి తీరని లోటు గా అభివర్ణించారు.

## స్వతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై పర్యవేక్షణ



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 12( నినాదం) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 14 న జరుగనున్న స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్ లు తమ ఏర్పాట్లపై బిజీగా మారారు. జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరేడ్ గ్రౌండ్ ను మంగళవారం పరిశీలించి వివిధ శాఖల అధికారులకు చేయాల్సిన పనులపై ఆదేశాలు జారిచేశారు. అలాగే జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జగిత్యాల పట్టణంతోపాటు జిల్లా వ్యాప్తంగా భద్రతా చర్యలను బలోపేతం చేశారు. ఈ క్రమంలో డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ ఆధ్వర్యంలో జగిత్యాల, కోరుట్ల మెట్ పల్లి లో ప్రధాన ప్రదేశాలు, కార్యాలయాలు, ప్రజా రవాణా కేంద్రాలు, సమావేశ ప్రాంగణాలు, ముఖ్య రహదారులు, వంతెనలు, వంటి ప్రదేశాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.అనుమానాస్పద వాహనాలు, సంచులు, పార్సెల్లు, వదిలివేసిన ప్యాకేజీలు మరియు అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. భద్రతా ప్రమాణాల ప్రకారం ప్రతి ప్రాంతాన్ని సిస్టమేటిక్‌గా తనిఖీ చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టారు. ప్రజలకు అపరిచిత వస్తువులు, అనుమానాస్పద పరిస్థితులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తి వేయాలి

**-మున్సిపాలిటీలో లేని నిబంధన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎందుకు ?**


**-తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్**



**భీమదేవరపల్లి ఆగస్టు 12 (నినాదం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరూ పిల్లల నిబంధనను చట్ట సవరణ చేయాలి అని అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు అన్నారు.మంగళవారం ముల్కనూర్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎలక్షన్లలో స్థానిక సర్పంచి, ఎంపిటిసి ,జడ్పిటిసి అభ్యర్థులు ఎంత మంది పిల్లలు ఉన్న స్థానిక సంస్థలలో పోటీ చేయడానికి అవకాశం కల్పించే విధంగా చట్ట సవరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపాలిటీలలో లేని నిబంధన స్థానిక సంస్థలలో ఎన్నికల్లో ఎందుకు అని దుయ్య బట్టారు, మున్సిపాలిటీలలో ఉన్న నిబంధనకు అనుకూలంగా స్థానిక సంస్థలు ఎల క్షన్లలో కూడా ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పించే విధంగా కీలక నిర్ణయం ప్రభుత్వం తీసుకోవాలని అన్నారు. స్థానిక ఎన్నికల చట్ట సవరణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,ప్రజాప్రతినిధులు ప్రభుత్వపై ఒత్తిడి తెచ్చి ప్రజాప్రతినిధులు ఇద్దరు పిల్లలున్న వారే ఎన్నికల్లో పోటీ చేయుటకు అర్హులు అనే నిబంధనలను తొలగించేయాలి.స్థానిక సంస్థలలో పోటీచేయాలనే కోరికను అధిక సంతానం ఉండటం వల్ల చేయలేకపోతున్న వారు చాలా మంది ఉన్నారని ,మున్సిపాలిటీలో కూడా ఇలాంటి నిబంధనలు ఉన్న 2019 మున్సిపాలిటీ చట్ట సవరణ తీసుకురావడం జరిగింది అదేవిధంగా ప్రజాప్రతినిధులు ,ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి అన్ని పార్టీల నాయకులు పార్టీలకతీతంగా ఇద్దరు పిల్లల నిబంధనలను సవరణ చేసి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వానికి ఒత్తిడి తేవాలని కోరుతున్నాం.మునిసిపాలిటీలకు లేని నిబంధన స్థానిక ఎలక్షన్లకు ఎందుకు..? స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకొని సవరణ చేసిన తర్వాతనే స్థానిక ఎలక్షన్ల నోటిఫికేషన్ విడుదల చేయవసినదిగా ప్రభుత్వానికి తెలంగాణ అంబేద్కర్ సంఘం పక్షాన విజ్ఞప్తి చేస్తున్నాం.

## ఇజ్రాయిల్ దాడుల్లో మరణించిన జర్నలిస్టులకు టీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) సంతాపం

**-అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో నివాళి**



ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 12: (నినాదం):ఇజ్రాయిల్ సైనిక దాడుల్లో మరణించిన జర్నలిస్టుల కుటీయూ డబ్ల్యూయుజె(టీజేఎఫ్) ఘనంగా నివాలులు అర్పించారు.ఖమ్మం నగరంలోని మయూరి సెంటర్ లో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం రాత్రి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టులు కొవ్వొత్తులతో నివాళి అర్పించారు.ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లాఅధ్యక్ష,కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు మాట్లాడుతూ...పాలస్తీనా పై ఇజ్రాయిల్ సాగిస్తున్న అమానుష దాడులను అలాగే ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధ ఖండ వల్ల పాలస్తీనాలోని పసిపిల్లలు సైతం మరణిస్తున్నారు.ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నప్పటికి దాడులను ఇజ్రాయిలు నిలుపుదల చేయడం లేదు.పాలస్తీనాను అక్రమించుకోవాలనే యుద్ధ కాంక్షతో యుద్ధం చేస్తోందని వారు విమర్శించారు.ఇజ్రాయిల్ బాంబు దాడుల్లో హాస్పిటల్,పాఠశాలలు ధ్వంసమయ్యాయి.అక్కడి ప్రజానీకానికి తిండి కాదు కదా..త్రాగేందుకు మంచినీళ్లు కూడా దొరకడం లేదు.ఈ వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు కవరేజ్ చేస్తూ జర్నలిస్టులు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా వార్తల కవరేజ్ చేస్తున్నారు.వాస్తవాలు ప్రపంచానికి తెలియజేస్తున్నారనే ఆగ్రహంతో పాలస్తీనా లోని జర్నలిస్టుల శిభిరంపై ఇజ్రాయిల్ బాంబులతో దాడి చేయడంతో ఇప్పటి వరకు 200 ల మంది జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోయారు.ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకుని,విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు ఇజ్రాయిల్ సైన్యం నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ జర్నలిస్టులు కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే టీజేఎఫ్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ టివి ఉదయ్, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యల్లమందల జగదీష్, కార్యదర్శి కక్రిషా అశోక్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు,జిల్లా నాయకులు వెంకటకృష్ణ, నల్లమోతు శ్రీనివాస్, మోహన్, శేఖర్, , పులి శ్రీను, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## 14న జరిగే యాదవ రెజింగ్ లా రాజ్ కలశ యాత్రను జయప్రదం చేయండి

**-మేకల మల్లిబాబు యాదవ్**



ఖమ్మం, ఆగస్టు 12(నినాదం): అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపట్టిన యాదవ రెజింగ్ లా కలశ యాత్ర ఈనెల 13వ తారీకు ఖమ్మం జిల్లాలోకి చేరుకుంటుందని, 14వ తారీఖు గురువారం నాడు ఎన్టీఆర్ సర్కిల్, ఖమ్మం నుండి యాత్ర బయలు దేరుతుందని, పెద్ద ఎత్తున యాదవులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మంగళవారం నాడు జరిగిన మండల యాదవ నాయకుల ముఖ్య సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ యాదవ రెజింగ్ లా కలశ యాత్ర 13వ తారీకు సూర్యాపేట నుండి ఖమ్మం జిల్లాలోకి ప్రవేశిస్తుందని, నాయకన్ గూడెం, కూసుమంచి, తల్లంపాడు మీదుగా ఖమ్మం చేరుకుని, ఖమ్మంలో భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టి, 14వ తారీఖున ఎన్టీఆర్ సర్కిల్ నుండి రఘునాథపాలేం మండలం బల్లేపల్లి, మంచుకొండ, బూడిదంపాడు, కామేపల్లి మండలం పండితాపురం, ముచ్చర్ల రోడ్డు, కొత్త లింగాల , గోవింద్రాల పొన్నెకల్లు మీదుగా మహ-బాద్ జిల్లా డోర్నకల్ కు చేరుకుంటుందని రూట్ మ్యాప్ ను వివరించారు.ఈ యాత్ర కార్యక్రమంలో మండలాల నుండి పెద్ద ఎత్తున యాదవులు కోలాట నృత్యాలతో, మన సంస్కృతి సాంప్రదాయాన్ని చాటుకుంటూ యాత్రలో పాల్గొనాలని మల్లి బాబు యాదవ్ తెలిపారు. దేశాన్ని పరిపాలిస్తున్న ప్రభుత్వాలు బీసీలలో అధిక జనాభా కలిగిన యాదవులను, యాదవుల త్యాగాలను, బలిదానాలను విస్మరిస్తున్నాయని, దానిలో భాగంగా 1962 – 65 వరకు జరిగిన భారత్ చైనా యుద్ధంలో అహీర్ రెజిమెంట్ ( యాదవ రెజిమెంట్ ) తరపున యాదవులు పాల్గొని చైనా వారిని దీటుగా ఎదుర్కొనీ, భారత భూభాగాన్ని ఆక్రమించకుండా అడ్డుకోవడం జరిగిందని, ఈ యుద్ధంలో 114 మంది యాదవులు ప్రాణత్యాగం చేశారని, ఆ త్యాగాలకు గుర్తింపు లేకుండా, అంతేకాకుండా ఆ రెజిమెంట్ ను రద్దు చేయడం జరిగిందని, దీనికి నిరసనగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న బీహార్ లోని పాట్నా నుండి భారీ ఎత్తున అన్ని రాష్ట్రాల గుండా లక్ష కిలోమీటర్లు యాత్ర కార్యక్రమం నిర్వహించబడిందని, దీనివలన అన్ని రాష్ట్రాలలోని యాదవులు చైతన్యం కూడా జరుగుతుందని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల యాదవ సంఘం నాయకులు జక్కుల బ్రహ్మయ్య, మంద నాగేశ్వరరావు, మేకల అశోక్, ఎర్రగడ్డ చంద్రయ్య చింతల వెంకయ్య, అరి పిన్ని అశోక్,మేకల మహేష్ బాబు, అరవ లాల్ కృష్ణ అల్లిక బక్కయ్య, కేతబోయిన రాంబాబు సత్తి వీరబాబు, చింతల చిన్న వెంకయ్య అర్వ సత్యం అర్వ బాబు,అర్వ సోమయ్య,కేతబోయిన వెంకటేశ్వర్లు, పొన్నెకల్ వెంకన్న, అర్వ నాగరాజు, కంపసాటి ఉపేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## మతిస్థిమితం లేని వ్యక్తి చెరువులో పడి మృతి



**జమ్మికుంట, ఆగస్టు 12 (నినాదం) :** జమ్మికుంట పట్టణానికి చెందిన మహమ్మద్ జబ్బర్(64) అనే వ్యక్తి మతిస్థిమితం సరిగా లేక చెరువులో పడి మృతి చెందాడు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గత కొద్ది వారాలుగా మతిస్థిమితం సరిగా లేక జబ్బర్ పట్టణంలో తిరుగుతుండేవాడని, ఈనెల 12న బయటకు వెళ్లి ప్రమాదవశాత్తు నాయిని చెరువులో పడి ఈత రాక మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

